సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 266 పేజీలు: 4 మంగళవారం 4-2-2025 వెల: 5/రూ -

**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్, 89193 45606

## రాజధానిలో ముగిసిన ప్రచారం

**మూడు పార్టీల హోరాహోరీ**

**మరోసారి అధికారం కోసం ఆమ్ ఆద్మీపార్టీ ప్రయత్నాలు**

**గట్టి పోటీని ఇస్తున్న బీజేపీ**

**గత వైభవానికి కాంగ్రెస్ పోరాటం**

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికల ప్రచారపర్వం ముగిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం మూడు పార్టీలు తీరిక లేకుండా ప్రచారం చేశాయి. పుష్కరకాలంగా ఢిల్లీని ఏలుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ మరోసారి అధికారం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటుతూ అసెంబ్లీ ఎన్నికల్లో చతికిలపడుతున్న బీజేపీ ఈసారి ఆప్‌ను గద్దె దింపేందుకు గట్టిగానే కష్టపడుతున్నది. గత మూడు ఎన్నికల్లో ఓటముల తర్వాత ప్రభావాన్ని కోల్పోయిన



## చంద్రబాబుతో నటుడు సోనూసూద్ భేటీ



**ట్రస్ట్ తరపున నాలుగు అంబులెన్సుల అప్పగింత**

**సూద్‌ను అబినందించిన సీఎం చంద్రబాబు**


అమరావతి: సీఎం చంద్రబాబును నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూసూద్ సోమవారం అమరావతిలోని సచివాలయంలో కలిశారు. ఏపీ ప్రభుత్వానికి సోనూసూద్ ఫౌండేషన్ నాలుగు అంబులెన్స్‌లను అందించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును కలిసిన సోనూసూద్.. ఫౌండేషన్ అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు. అనంతరం నాలుగు అంబులెన్స్‌లను సీఎం ప్రారంభించారు. మర్యాద పూర్వకంగా తనను కలవడానికి వచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా చంద్రబాబు అభినందించారు. ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వాహనాలు అందించినందుకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కరోనా సమయంలో ఆయన చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. సీఎం చంద్రబాబుతో భేటీ అనంతరం సోనూసూద్ మీడియాలో మాట్లాడారు.

2లో

## పట్టుపడితే ఇద్దరికీ నష్టమే : కేంద్ర హోంశాఖ


**విభజన సమస్యలను సమన్వయంతో పరిష్కరించుకోవాలి**

కేంద్ర హోంశాఖ కార్యాలయంలో ఏపీ, తెలంగాణ అధికారులు సమావేశమయ్యారు. ఇటీవల హోంశాఖ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన గోవింద్ మోహన్ తొలిసారిగా ఏపీ, తెలంగాణ విభజన చట్టాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లోని సంస్థల ఆస్తులు, అప్పుల బదలాయింపుపైనే



2లో

## 'ఎమ్మెల్యేల అనర్హత'పై 10న తదుపరి విచారణ



**కేటీఆర్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు నిర్ణయం**

**కౌశిక్‌రెడ్డి, వివేకానంద్‌ల పిటిషన్‌కు జత చేసిన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం**

**వీరి పిటిషన్ విచారణ సందర్భంగా ఇటీవల ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు**

**అసెంబ్లీ ముగిసేలోగా నిర్ణయం తీసుకుంటారా? అని ప్రశ్న**

న్యూఢిల్లీ: తెలంగాణలో బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలను

2లో

## కలెక్టర్ ఎదుటే పరస్పర వాగ్వాదం

**తండ్రీకొడుకులు మోహన్ బాబు, మనోజ్‌ల ఫిర్యాదులు**

**తన ఆస్తిలో అక్రమాలను తొలగించాలన్న మోహన్ బాబు**

హైదరాబాద్: మెజిస్ట్రేట్ ఎదుట మంచు మనోజ్, మంచు మోహన్ బాబు పరస్పరం దూషణలకు దిగారు. మంచు మోహన్ బాబు ఫిర్యాదుతో ఇద్దరిని జిల్లా కలెక్టర్ విచారణకు పిలిచారు.



## కులగణనతోనే ఆ వర్గాలకు న్యాయం

**రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మాన చర్చలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ**

**తెలంగాణ కులగణనలో విస్మయపరిచే అంశాలు వెలుగులోకి వచ్చాయి**

**సుమారు 90 శాతం దళితులు, ఆదివాసీ, ఓబీసీ, మైనార్టీ వర్గాల వారే..**

**దేశవ్యాప్తంగా కులగణనను చేపడితేనే అభివృద్ధి నమూనా సాధ్యమని వ్యాఖ్య**

**కులగణనలో కృత్రిమ మేధను వినియోగించాలని సూచన**



న్యూఢిల్లీ: తెలంగాణలో నిర్వహించిన కులగణనలో విస్మయపరిచే అంశాలు వెలుగులోకి వచ్చాయని.. జనాభాలో 90శాతం మంది దళితులు, ఆదివాసీలు, మైనార్టీటలు, ఓబీసీ వర్గాలకు చెందినవారే ఉన్నారని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశమంతటా ఇదే తరహా ధోరణి ఉందని, కులగణనతోనే ఆ వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సోమవారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణలో నిర్వ హించిన కులగణన అంశాన్ని ప్రస్తావించారు."తెలంగాణలో మేం కుల గణన నిర్వహించాం. అందులో విస్మయపరిచే అంశాలు గుర్తించాం.

2లో



## వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి డి.ఎస్.పి

**వాహనాలు ధరించడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చు : సీఐ**

**మైనర్లకు వాహనాలు ప్రమాదాలకు గురికాకండి**

**మైనర్లకు వాహనాలు ఇచ్చిన ఎడల వాహనాలు సీజ్ చేయబడును**



2లో



## రాజ్‌తరుణ్ భార్య లావణ్యపై హత్యాయత్నం

**లావణ్య ఇంట్లోకి బలవంతంగా చొరబడ్డ మస్తాన్‌సాయి**

**రహస్య వీడియోలు ఉన్న హార్డ్‌డిస్క్ ఇవ్వాలని బెదిరింపు**

**నార్సింగి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలు**

**ఒకరి అరెస్టు, మరొకరికి నోటీసులు, హార్డ్‌డిస్క్ సీజ్**

**గతంలో ఆమెపై మస్తాన్ అత్యాచారం చేసినట్టు ఆరోపణలు**

మణికొండ: సినీ హీరో రాజ్ తరుణ్ భార్య లావణ్యపై హత్యాయత్నం జరిగింది. గతంలో ఆమెపై అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న, గుంటూరులో నమోదైన ఆ కేసులో నిందితుడిగా ఉన్న రావి బావాజీ మస్తాన్ సాయి ఈ దారుణానికి తెగపడ్డాడు. లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న నార్సింగి పోలీసులు సోమవారం మస్తాన్‌ను అరెస్టు చేశారు.

ప్రజల అస్త్రం

మంగళవారం
4-2-2025



## B.R OXFORD ఒలింపియాడ్ స్కూల్ లో వసంత పంచమి పూజోత్సవం... .

**కందుకూరు అస్త్రం న్యూస్:** కందుకూరు పట్టణం లోని పామూరు రోడ్ నందు ఉన్న బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో వసంత పంచమి సందర్భంగా సోమవారం సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ జి.బాల భాస్కరరావు విద్యార్థుల సమక్షంలో సరస్వతీ దేవి పూజను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ ఉన్నం భాస్కరరావు గారు,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్ర బాబు,స్కూల్ డీన్, ప్రిన్సిపాల్స్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.పూజ అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికి అమ్మవారి వద్ద పూజించిన పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్ ను అందజేశారు.

## రాజ్‌తరుణ్ భార్య లావణ్యపై హత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి)

అతడికి సహకరించిన గుంటూరు వాసి షేక్ ఖాజా మొయినుద్దీన్‌కు నోటీసులు జారీ చేశారు. పోలీసులు, బాధితురాలి కథనం ప్రకారం... లావణ్యకు మస్తాన్ సాయితో 2022లో పరిచయమైంది.ఆమెతో పలు సందర్భాల్లో వీడియో కాల్స్ మాట్లాడిన మస్తాన్ దాదాపు 40 కాల్స్ రికార్డు చేశాడు. 2023లో గుంటూరులో జరిగిన మస్తాన్ సోదరి వివాహానికి అతడు ఆహ్వానించడంతో లావణ్య వెళ్లింది. ఆ సందర్భంలో ఆమె తన వీడియోల విషయం ప్రశ్నించగా... తీవ్రంగా దాడి చేసిన మస్తాన్ ఆమెపై లైంగిక దాడికీ పాల్పడ్డాడు. వెంటనే ఆమె ఈ విషయాన్ని రాజ్‌తరుణ్‌కు ఫోన్ ద్వారా చెప్పారు. తాను హీరోగా ఉన్నానని, తన పేరు బయటకు రాకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని అతడు అనడంతో లావణ్య అక్కడి పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మస్తాన్‌పై కేసు నమోదైంది.

**హార్డ్‌డిస్క్ లో నగ్నవీడియోలు, కాల్ రికార్డింగ్‌లు..**

ఇదిలా ఉండగా... మస్తాన్ సాయి అనేక మంది ఆడవాళ్ల జీవితాలతో ఆడుకుంటున్నాడని, స్నేహం, ప్రేమ, పెళ్లి పేరుతో వారికి వల వేస్తున్నాడని లావణ్యకు తెలిసింది. మరికొందరి ఫోన్లు హ్యాక్ చేసి వారి వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడినట్లు ఆమె దృష్టికి వచ్చింది. అలా సంగ్రహించిన, రికార్డు చేసిన వందలాది నగ్న వీడియోలు, కాల్ రికార్డులను 4 టీబీ సామర్థ్యం కలిగిన హార్డ్‌డిస్క్‌లో మస్తాన్ దాచినట్లు గమనించింది. ఇటీవల మస్తాన్ సాయి ఇంటికి వెళ్లిన ఆమె.. ఆ హార్డ్‌డిస్క్‌ను తన అధీనంలోకి తీసుకుని ఇంటికి తీసుకువచ్చారు. అప్పటి నుంచి ఆ హార్డ్‌డిస్క్ కోసం మస్తాన్ అనేక రకాలుగా లావణ్యపై ఒత్తిడి చేస్తున్నాడు. గత నెల 31న మరికొందరితో కలిసి లావణ్య ఇంటికి వచ్చిన మస్తాన్ ఆమెపై దాడికి యత్నించాడు. టీవీ, సీసీ కెమెరాలు సహా అనేక వస్తువులు ధ్వంసం చేశాడు. తీవ్ర భయాందోళనలకు గురైన ఆమె ఆ రోజు తన స్నేహితురాలి దగ్గర ఆశ్రయం పొంది అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆపై ఆదివారం రాత్రి మరోసారి డ్రగ్స్ మత్తులో లావణ్య ఇంటికి వచ్చిన మస్తాన్ ఆమెతో పాటు ఆమె సోదరుడినీ నిర్బంధించాడు. లావణ్య గొంతు నులిమి హత్యాయత్నం చేసి, ల్యాప్‌టాప్, హార్డ్‌డిస్క్ తదితరాలను బలవంతంగా లాక్కున్నాడు. ఆ సమయంలో అతడి వెంట ఖాజా, మరొకరు కూడా ఉన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆదివారం సాయంత్రం లావణ్య నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మస్తాన్, ఖాజా సహా ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సోమవారం మస్తాన్‌ను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించిన పోలీసులు ఖాజాకు నోటీసులు జారీ చేశారు. మస్తాన్ వద్ద ఉన్న బ్యాగ్ నుంచి హార్డ్‌డిస్క్, ల్యాప్‌టాప్ తదితరాలు స్వాధీనం చేసుకున్నారు. వీటిని విశ్లేషి ంచిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. నార్సింగి పోలీసులకు లావణ్య ఇచ్చిన ఫిర్యాదులో మరో ప్రముఖ హీరో పేరునూ ప్రస్తావించారు.

## కులగణనతోనే ఆ వర్గాలకు న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో సుమారు 90శాతం మంది దళితులు, ఆదివాసీలు, మైనార్టీటలు, ఓబీసీ వర్గాలకు చెందినవారే ఉన్నారు. దేశం మొత్తంలోనూ ఇదే తరహా పరిస్థితి ఉందని నేను నమ్ముతున్నా. దేశంలో ఓబీసీల జనాభా 50శాతానికిపైగా ఉంది. ఇంకా గమనిస్తే అది 55% వరకు ఉండొచ్చు. 16% దళితులు, 9% ఆవాసీలు, 15% మైనార్టీలు ఉన్నారు..”అని రాహుల్ పేర్కొన్నారు. దేశంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా అందులో అందరికీ భాగస్వామ్యం కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని రాహుల్ పేర్కొన్నారు. “దళితులు, ఆదివాసీ, ఓబీసీ, మైనార్టీటలు ఈ దేశానికి ఆస్తుల వంటివారు. కానీ దేశంలోని ఎలాంటి పెద్ద కార్పొరేట్ సంస్థలను పరిశీలించినా.. అవి దళితులు, ఓబీసీలు, ఆదివాసీలు, మైనార్టీటల యాజమాన్యంలో లేవు. పెద్దపెద్ద మీడియా సంస్థలు ప్రధాని మోదీకి మద్దతిస్తాయి. ప్రతిరోజూ నవ్వు ముఖాన్ని ప్రదర్శిస్తాయి. అలాంటి మీడియా ఎన్నడూ ఈ వర్గాల వారిని పట్టించుకోవడం లేదు. కేంద్రం ఎలాంటి కొత్త అభివృద్ధి నమూనాను ఆవిష్కరించాలని భావించినా.. అది కేవలం కులగణనను ఈ సభలో టేబుల్‌పై ఉంచితేనే సాధ్యమవుతుంది. ఒక్కసారి కులగణన చేస్తేనే దేశంలోని 90శాతం జనాభా సంపద, శక్తి ఉందో తెలుస్తుంది”అని చెప్పారు. రాహుల్ ప్రసంగిస్తున్న సమయంలో లోక్‌సభలో అధికార పార్టీ సీట్లను చూపిస్తూ.. “బీజేపీలో ఓబీసీ, దళిత, ఆదివాసీ ఎంపీలు ఉన్నారు. జనాభాలో వారు 50 శాతంగా ఉన్నా వారికి కచ్చితంగా అధికారం మాత్రం లేదు. మీరు అధికారపక్షంలో కూర్చున్నా.. నోరు మెదపలేరు. అదే దేశంలో వా స్తవం”అని వ్యాఖ్యానించారు. దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ఇతర ఎంపీలు లేచి.. ప్రధాని మోదీ స్వయంగా ఓబీసీ వర్గానికి చెందిన వారని.. మీకు కళ్లు కనిపించడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.తన ప్రసంగాన్ని కొనసాగించిన రాహుల్.. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టినప్పుడే ఆయా వర్గాలకు న్యాయం





## వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి డి.ఎస్.పి

(మొదటి పేజీ తరువాయి)

కనిగిరి : అస్త్రం న్యూస్ : పట్టణంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశానుసారం కనిగిరి డి. ఎస్.పి సాయి యశ్వంత్ ఈశ్వర్ ఆధ్వర్యంలో కనిగిరి సీ. ఐ ఖాజవలి, పోలీసు సిబ్బంది హెల్మెట్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కలిపించారు.ఈ కార్యక్రమంలో కనిగిరి డి.ఎస్.పి సాయి యశ్వంత్ ఈశ్వర్,కనిగిరి సి. ఐ ఖాజవలి మరియు పోలీసు సిబ్బంది హెల్మెట్ ధరించి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.తదనంతరం పట్టణంలోని పామూరు బస్టాండ్ సెంటర్ లో వాహనదారులకు సూచనలు ఇచ్చారు.వాహనాలపై ప్రయాణం చేసేప్పుడు హెల్మెట్ ధరించాలని,ఇద్దరు వాహనం ప్రయాణిస్తే వారు కూడా హెల్మెట్ ధరించే ప్రయాణం చెయ్యాలని తెలియజేశారు18 సంవత్సరాలలోపు వారికి వాహనాలను పెద్దలు ఇవ్వరాదని,అలా మైనర్ లు వాహనాలు నడిపితే ద్విచక్ర వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు.హెల్మెట్ ధరించాక పోవడం వల్ల ప్రాణాలు ప్రమాదాల్లో పడతాయని,హెల్మెట్ ను ధరించే ప్రయాణం చెయ్యాలని తెలిపారు.హైకోర్టు ఇచ్చిన తీర్పును కఠినంగా అమలు చేస్తామని తెలిపారు.పట్టణంలో హెల్మెట్ ధరించి ప్రాణించే వాహనదారులకు గులాబి పువ్వును ఇచ్చి అభినందించారు



కనిగిరి డి. ఎస్.పి సాయి యశ్వంత్ ఈశ్వర్,హెల్మెట్ ధరించక ప్రయాణం చేసేవారికి తీవ్రంగా హెచ్చరించారు.

## ‘ఎమ్మెల్యేల అనర్హత’పై 10న తదుపరి విచారణ

(మొదటి పేజీ తరువాయి)

అనర్హులుగా ప్రకటిస్తూ చర్యలు తీసుకునేలా శాసనసభ స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై.. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, గూడెం మహీపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీలపై కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితరులు రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ తరఫున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించగా.. ఏడుగురు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలన్న ఈ పిటిషన్ ప్రతిని, ప్రతివాది అయిన తెలంగాణ స్పీకర్ తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీకి అందజేయాలని ధర్మాసనం ఆదేశించింది. బీఆర్ఎస్‌ను వీడిన మరో ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి గతంలో దాఖలైన పిటిషన్‌తో కేటీఆర్ పిటిషన్‌ను జత చేసింది. తదుపరి విచారణను ఈ నెల 10కి వాయిదా వేసింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, దానం నాగేందర్ పై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద్ పిటిషన్ వేశారు. దీనిపై గత శుక్రవారం విచారణ జరిపిన జస్టిస్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసి ధర్మాసనం..తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీపై అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం చేయడాన్ని తప్పుబట్టిన సుప్రీంకోర్టు.. ‘తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటామంటే ఎంత కాలం? అసెంబ్లీ గడువు ముగిసే దశలో నిర్ణయం తీసుకుంటారా?’అంటూ ఘాటుగా వ్యాఖ్యానించింది. అనర్హులుగా ప్రకటిస్తూ చర్యలు తీసుకునేలా శాసనసభ స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై.. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది.

## రాజధానిలో ముగిసిన ప్రచారం

కాంగ్రెస్ పార్టీ ఈసారి గత వైభవాన్ని పొందేందుకు శ్రమిస్తున్నది. దీంతో మూడు పార్టీల మధ్య త్రిముఖ పోరు నెలకొన్నది. దేశ రాజధాని కావడంతో ఢిల్లీ ఫలితాలు దేశ రాజకీయాల్లోనూ కీలకంగా మారనున్నాయి.2013 నుంచి ఢిల్లీ ఓటర్లు లోక్‌సభ ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ అసెంబ్లీకి వచ్చే సరికి కేజ్రీవాల్‌కే సీఎం కుర్చీని కట్టబెడుతున్నారు. ముఖ్యంగా ముస్లిం, దళిత, సిక్కు ఓటర్లలో, మురికివాడల్లో కేజ్రీవాల్‌కు ఆదరణ ఉన్నది. అయితే, ప్రభుత్వ వ్యతిరేకత, అవినీతి ఆరోపణలు, నేతల అరెస్టులు, వలసలు, నగరంలో వాయు, నీటి కాలుష్యం, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలు ఈసారి ఆమ్ ఆద్మీకి మైనస్‌గా మారాయి.ఢిల్లీలో 1998 నుంచి బీజేపీ అధికారానికి దూరంగా ఉంది. ఈసారి కచ్చితంగా విజయం సాధించాలనే పట్టుదలతో బీజేపీ ఉంది. ఇందుకోసం అన్ని అస్త్రాలనూ ఉపయోగిస్తున్నది. గతంలో విమర్శించిన ఆప్, కాంగ్రెస్ నేతలను పార్టీలో చేర్చుకొని టికెట్లు ఇచ్చింది. ఉచితాలకు వ్యతిరేకం అంటూనే ఢిల్లీలో భారీగా హామీలు ప్రకటించింది.

**కాంగ్రెస్ ప్రభావమెంత?**

2013 నుంచి ఢిల్లీలో కాంగ్రెస్ క్రమంగా ప్రభావాన్ని కోల్పోయింది. పోయిన వైభవాన్ని తిరిగి పొందేందుకు ఈసారి కాంగ్రెస్ గట్టిగానే ప్రయత్నిస్తున్నది. కొన్ని స్థానాల్లో బలమైన అభ్యర్థులను పోటీలో దింపింది. ఈసారి ఫలితాలు భిన్నంగా ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత రెండు ఎన్నికలల్లో కనిపించిన ఏకపక్ష ఫలితాలు ఈసారి ఉండకపోవచ్చని చెప్తున్నారు. కాంగ్రెస్ సాధించే ఓట్లను బట్టి ఆప్, బీజేపీ గెలుపోటములు ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ముస్లిం, దళితులు గణనీయంగా ఉన్న 12 స్థానాల్లో ఆప్–కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోటీ ఉన్నట్టు చెప్తున్నారు. మిగతా స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పొందేవి ఆప్ సంప్రదాయ ఓట్లనా? ప్రభుత్వ వ్యతిరేక ఓట్లనా అనేది ఫలితాలను నిర్ణయించడంలో కీలకమని అంచనా వేస్తున్నారు.

## చంద్రబాబుతో నటుడు సోనూసూద్ భేటీ



’ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ ఫెసిలిటీ అభివృద్ధి చేయడంలో మా వంతు కృషి చేస్తున్నా. చాలా మంది అంబులెన్స్‌లు కావాలని అడిగారు. అందుకే ఎమర్జెన్సీ లైఫ్ సేవింగ్ కోసం వాటిని అందిస్తున్నా. ఏపీ ప్రజలు నా హృదయానికి చాలా దగ్గరగా ఉంటారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఏపీ నా రెండో ఇల్లు లాంటిది. ఇక్కడి ప్రజలు నన్ను ఉన్నతస్థాయిలో నిలబెట్టారు. నా భార్య ఏపీకి చెందిన మహిళే. ఎవ్వరికీ ఏ అవసరం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటా. ప్రతి ఒక్కరూ గొప్పవారు అయ్యాక సమాజానికి సేవ చేయాలి. నటులు సైతం సినిమాల్లో నేమ్, ఫేమ్ సంపాదించాక తిరిగి సొసైటీకి ఎంతో కొంత ఇవ్వాలి. కొవిడ్ సమయం నుంచీ నేను చంద్రబాబుతో టచ్‌లో ఉన్నానని అన్నారు. మొదటిసారిగా ఏపీకే అంబులెన్స్‌లు ఇచ్చా. నా ఫౌండేషన్ ప్రతి సామాన్యుడి కోసం పని చేస్తోంది. నేనూ సామాన్యుడిగానే ఉండాలని అనుకుంటా. ప్రజలకు సేవ చేయడానికే రాజకీయ నాయకులు ఉన్నారు. సీఎంకు ఇప్పుడే నాలుగు అత్యాధునిక అంబులెన్స్‌లు ఇచ్చా. అందులో టాప్ ఫెసిలిటీలు ఉన్నాయి. మేము ఇచ్చే వాహనాలను నడపేందుకు డ్రైవర్లు కావాలి, మెయిన్‌టనెన్స్ చేయాలి. ఆ సపోర్ట్ ఏపీ ప్రభుత్వం నుంచి వస్తోంది. రాష్ట్రంలో వాటి అవసరం ఎవ్వరికి ఉన్నా వాడుకోవచ్చు. సీఎం చాలా బాగా రిసీవ్ చేసుకున్నారు. ఇది చాలా మందిని ఇన్‌స్పైర్ చేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నన్ను ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండమంటే నేను రెడీ. తెలుగులో సినిమాలు చేయలేకపోవడానికి ఫతే సినిమా నిర్మాణంలో బిజీగా ఉండడమే కారణం. ఈ సినిమాకు సిరీస్ కూడా ఎ÷–లాన్ చేస్తున్నానని’ చెప్పారు.

## పట్టుపడితే ఇద్దరికీ నష్టమే : కేంద్ర హెూంశాఖ

ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం.దాదాపు రెండేళ్ల తర్వాత విభజన చట్టం అమలుపై హెూంశాఖ లోతుగా సమీక్షించింది. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవాలని హెూంశాఖ సూచించింది. రెండు రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు మద్దతు ఇస్తామని హెూంశాఖ తెలిపింది. నిధుల పంపకాల్లో సమస్యలపై సానుకూల దృక్పథంతో ఉండాలని హెూంశాఖ తెలిపింది. ఎక్కువ వాటా కోసం పట్టుపడితే ఇద్దరికీ నష్టమేనని కేంద్ర కార్యదర్శి చెప్పినట్లు తెలిసింది. కోర్టుకు వెళితే తామేమీ చేయలేమని హెూం మంత్రిత్వ శాఖ స్పష్టం చేసినట్లు సమాచారం. ఉన్నతాధికారుల స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించినట్లు సమాచారం.అయితే, 9, 10 షెడ్యూలోని సంస్థల విషయంలో న్యాయ సలహా తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు.

## కలెక్టర్ ఎదుటే పరస్పర వాగ్వాదం

(మొదటి పేజీ తరువాయి)

ఆ క్రమంలో సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ముందు వీరిద్దరు హాజరయ్యారు. దీంతో వారిద్దరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. జిల్లా కలెక్టర్ వారిద్దరిని రెండు గంటల పాటు విచారించారు. అయితే వచ్చే వారం మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని వారిద్దరిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మరోవైపు తల్లిదండ్రులు, వృద్ధులు సంరక్షణ చట్టం కింద తనకు భద్రత కల్పించాలంటూ జిల్లా కలెక్టర్‌ను కోరారు. అలాగే తన ఆస్తులను సైతం కాపాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆస్తి అంతా తాను కష్టపడి సంపాదించిందని జిల్లా కలెక్టర్‌కు మోహన్ బాబు వివరించారు. అలాంటి ఈ ఆస్తిలో ఎవరి హక్కు లేదని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే తనకు సంబంధించిన ఆస్తిలో మంచు మనోజ్ ఉన్నారని.. అతడిని అందులోనుంచి ఖాళీ చేయించాలని కోరారు. తల్లిదండ్రులు, వృద్ధులు, సంరక్షణ, పోషణ చట్టం కింద తనకు రక్షణ కల్పించాలంటూ కొద్దిరోజుల క్రితం తన ప్రతినిధితో మోహన్‌బాబు లేఖ పంపించారు. బాలాపూర్ మండలం జల్‌పల్లి గ్రామంలో తానుంటున్న ఇంట్లోకి మనోజ్ అక్రమంగా ప్రవేశించారని, ఆస్తులు కావాలంటూ డిమాండ్ చేస్తున్నారని అందులో పేర్కొన్నారు. మోహన్‌బాబు వేసిన పిటిషన్‌పై రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ఎదుట ఇటీవల మంచు మనోజ్ హాజరై వివరణ ఇచ్చారు. తాజాగా ఇవాళ మోహన్‌బాబు, మనోజ్ ఇద్దరూ కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఎదుట హాజరై ఆస్తి తగాదాలకు సంబంధించిన వివరాలు అందజేశారు. దాదాపు 2గంటల పాటు జిల్లా మేజిస్ట్రేట్ ఇద్దరినీ విచారించారు.

# సీసీ నిర్వాకం వివోఏకు శాపం?

**తన తప్పు లేదంటున్న వివోఏ???**

**అయినా పట్టించుకోని అధికారులు????**

**అధికారులకు నివేదిస్తున్న స్పందించడం లేదంటున్న వివోఏ!!!**

**న్యాయం జరగకుంటే ఆత్మహత్య శరణ్యం అంటున్న వివోఏ?**



**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** మహిళా సంఘాల కు సహకారం అందించాల్సిన వెలుగు శాఖ నుండి మహిళా సంఘానికి మంజూరైన రుణాన్ని డ్రా చేసి తీసుకున్న సిసి వల్ల తనకు ఇబ్బందులు నెలకొంటున్నాయని వివోఏ గాలి దేముడు ఆవేదన వ్యక్తపరిచారు. వివో ఏ గాలి దేముడు లిఖితపూర్వకంగా విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోనికోనాం క్లస్టర్ గుడివాడ వి ఓ లో (వివో ఏ) గా పని చేస్తన్నప్పుడు వాకపల్లి గ్రామం శంకలమ్మ ఎస్ హెచ్ జి కి స్త్రీనిధి రుణము 2,90000/- రూపాయిలు పెట్టడం జరిగిందని, రుణము పెట్టిన తరువాత సీసీ వానుమంత్ వివో ఏ గా పని చేస్తున్న తనకు ఫోన్ చేసి శంకులమ్మ ఎస్ ఎస్ జి (గ్రూపు) అమౌంట్ వెనక్కి కట్టేయాలి అని తనతో చెప్పడని. ఎందుకు సార్ అని నేను అడిగితే అగ్రూపు అమౌంట్ సీదరి, అప్పలకొండమ్మ! అల్లుడు మొత్తం అమౌంట్ వాడుకుంటాడు కాబట్టి అమౌంట్ వెనక్కి కట్టేయ్యాలని, కావున గ్రూపు అమౌంటు విత్ డ్రా చేసి తిసుకొని రా అని సిసి హనుమంత తనతో చెప్పాడన్నారు. తనపై అధికారి తనకు చెప్పిన మాట వినక తప్పదని అతను చెప్పినట్లే నగదు విత్ డ్రా చేసి కోనాం రిజర్వాయర్ దగ్గర అమౌంట్ 2,90000/- సీసీ కి అందజేయడం జరిగిందని తెలిపారు. అధికారికి నగదు ఇచ్చేటప్పుడు ఎటువంటిఆధారాలు లేకుండా చేసి తప్పించుకుంటు తీరుగు తున్నారన్నారు. అధికారికి డబ్బులు ఇచ్చేటప్పుడు రసీదు ఇమ్మని ఎలా అడగగలను ఆ అవకాశం తీసుకొని తను నగదు తీసుకున్నారని వివోఏ తెలిపారు. ఆ నగదు రుణంలో జమ చేయకుండా స్వార్ధానికి వాడుకోవడంతో ఆ నగదు నేను డ్రా చేయడంతో నేనే వాడుకున్నట్లు అభియోగాలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. అప్పటి ఏపిఎం అప్పలనాయుడు గ్రామంలో సమావేశం పెట్టి బలవంతపు సంతకాలు తీసుకుని తాను నిధులు వాడుకున్నట్లు ఆరోపిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విషయంపై ఏజీఎం కు ఫిర్యాదు చేశాను కానీ ఎటువంటి విచారణ చేయలేదని తెలిపారు. అయితే కార్యాలయం నుండి తనకు రెండు లక్షల 90000 కట్టాల్సిందిగా ఒత్తిడి తీసుకురావడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానని, కార్యాలయం నుండి ఒత్తిడి పెరగడంతో పోలీసులకు సైతం ఫిర్యాదు చేశానన్నారు.వారి ఒత్తిడి భరించలేక అప్పుచేసి మరి 50000 చెల్లించానని. అదే కాకుండా తాను విధులు నిర్వహిస్తున్న సమయంలో వేతనానికి సంబంధించి 2019 నుండి 2020 వరకు ఏడాది పాటు నెలకు 8000 చొప్పున జీతం డబ్బులు మంజూరు కాగా వివో ఏ అకౌంట్ లో జమ చేశారని ఆ ఏడాది వేతనం 96000 ఆ నగదు ఏ అకౌంట్లో జమ చేశారు ఆ విషయం తెలపడం లేదని ఆయన అన్నారు, అదే కాకుండా 2019లో హార్టికల్చర్ జీడీ మొక్కలు కు సంభాదించిన 43 మంది రైతులు కు జియో టాకింగ్ చేశానని ఒక సంవత్సరానికి సంబంధించి ఇన్ సెంటివ్ 30000 వచ్చిందని అ అమౌంట్ తనకు ఇవ్వలేదని, 30000 రూపాయలు గుడివాడ వివోఅకౌంట్ లో పడిందని మరి ఆ నగదు ఎక్కడ తనకు ఇవ్వకపోగా ఎక్కడ జమ చేశారో కూడా తెలియడం లేదన్నారు. వెలుగు సిబ్బంది తనకు ఇబ్బందులు పెడుతున్నారని జీడి మొక్కల పెంపకం ద్వారా వచ్చిన నగదు, తన వేతనం మొత్తం 126000 తనకు అందలేదని ఆ నగదు ఎక్కడ జమ చేశారు కూడా తెలియడం లేదన్నారు. ఇదే కాకుండా తాను కట్టిన 50,000 మొత్తం కలిపితే తాను కార్యాలయానికి 1,76,000 కట్టినట్లు కనిపిస్తుందన్నారు. అయితే సీసీ కి తాను నగదు చెల్లించానని చెబుతున్న నెత్తి నోరు కొట్టుకుంటున్న సదరు సీసీని రప్పించకుండా తనపై ఆ సంఘ సభ్యులచే దండా యాత్ర చేయించి ఇంటిపై ఒత్తిడి తీసుకురావడమే కాకుండా, మండలంలో విధులు నిర్వహిస్తున్న వివో లను తీసుకువచ్చి తనను తన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. వివో ఏను సీసీను ఒకచోటకు చేర్చి మాట్లాడమని చెబుతున్న వినడం లేదని తాను గిరిజనుడిని అని భావించి తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇటీవల మండలంలోని వెలుగు వివోఏలు అధికారులు తనమా గ్రామానికి వచ్చి తనకు నాన్న ఇబ్బందులు చేశారని దీంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాను అన్నారు. అధికారులు ఎప్పటికైనా స్పందించి తనకు న్యాయం చేయకుంటే తన కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకోక తప్పదని ఆయన ఉద్వేగ భరితంగా తెలిపారు.



## కరీంనగర్ హెడ్క్వార్టర్స్‌లో బ్లెడ్ సెంటర్ నిర్వాహకుల హల్చల్

- నగరంలో ప్రైవేట్ బ్లడ్ సెంటర్ నిర్వాహకుల ఇష్టారాజ్యం
- కరీంనగర్ బ్లడ్ సెంటర్నబి సీజ్ చేయాలి
- నామమాత్రపు తనీఖీలతోబి మా-మాబి అనిపిస్తున్న డ్రగ్ ఇన్స్పెక్టర్
- అధిక ధరలకు బ్లడ్ విక్రయిస్తున్న ప్రైవేటుబ్లడ్" సెంటర్ నిర్వాహకులు

ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిబామండ్లపల్లి యుగంధర్ కరీంనగర్ నగరంలో హెడ్క్వార్టర్స్ లోని బ్లడ్ సెంటర్ ను సీజ్ చేయాలని కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి జిల్లా ఆడిషనల్ కలెక్టర్ ఫ్రపుల్ దేశాయ్ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.ఆనంతరం రాష్ట్ర సహాయ కార్యదర్శి భామండ్లపల్లి యుగంధర్ మాట్లాడుతూ జిల్లా హెడ్క్వార్టర్స్ లో కరీంనగర్ బ్లడ్ సెంటర్ పేర నిర్వహిస్తున్న బ్లడ్ సెంటర్ ను సీజ్ చేసి సంబంధిత నిర్వహుకులపై నాన్బేలేబులల్ కేస్ లు నమోదు చేయాలన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో నిల్వ చేసిన రక్తనిల్వలను ప్రైవేటు బ్లడ్ సెంటర్ నిర్వహుకులకు బ్లడ్ అధిక ధరలకు విక్రయిస్తున్నారని బ్లడ్ నిమిత్తం వెళ్ళిన వారికి ప్రైవేటు సెంటర్స్ వారిని సంప్రదించండి బ్లడ్ కొరత ఉందంటూ తేగేసి చేప్తున్నారన్నారు ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ లో పనిచేసే సిబ్బంది నగరంలోని ప్రైవేటు బ్లెడ్ సెంటర్ నిర్వాహకులు సిండికేట్ అయ్యి రక్త నిల్వలు లేవని కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు రక్తాన్ని అమ్ముతున్నారన్నారు కరీంనగర్ బ్లడ్ సెంటర్ నిర్వాహకులు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని యుగంధర్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సుధీర్, మహేశ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

**కలెక్టర్ సందీప్ కుమార్ ... మొత్తం 122 దరఖాస్తుల స్వీకరణ**



**ఆస్త్రం, రాజన్న సిరిసిల్ల:** ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 122 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 67, సిరిసిల్ల మున్సిపల్ 18, జిల్లా పంచాయతీ అధికారి2, జిల్లా వైద్యాధికారి 2, జిల్లా సంక్షేమ అధికారి 4, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ 3, ఎస్సీ కార్పొరేషన్ 1, ఎస్సీ సంక్షేమ అధికారి 4, ఎస్ డి సి 5, డిఆర్డిఓ, వ్యవసాయ శాఖకు 2 చొప్పున, పౌరసరఫరా శాఖకు 3, విద్యాశాఖ, మత్స్యశాఖ, నీటిపారుదల శాఖ, ఎస్పీ ఆఫీస్, ఉపాధి కల్పన శాఖ, ఎంపీడీవో కొనరావుపేట, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట తంగల్లపల్లికి ఒకటి చొప్పున, వచ్చాయి.ప్రజావాణిలో ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధి ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే ముప్పిడి**



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** ఉద్యోగ ఉపాధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొవ్వూరు టిడిపి కార్యాలయంలో పత్రికా విలేకరులతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అబ్జర్వర్ కొట్ని బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటిగా వచ్చినవి ఎమ్మెల్సీ ఎన్నికలన్నారు. ఈ ఎన్నికకు కొవ్వూరు నియోజకవర్గం లో 9,754 ఓట్లు ఉన్నాయన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఎన్నికలను కూటమి ప్రభుత్వానికి భారీ మెజార్టీ బహుమతిగా కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఓటర్లు ఇవ్వాలని కోరారు. ఫిబ్రవరి 27న జరగబోయే ఉభయగోదావరి ఎమ్మెల్సీ ఎన్నికకు కూటమి ప్రభుత్వ తరుపున పేరా బత్తుల రాజశేఖర్ పోటీ చేస్తున్నారన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి మండల స్థాయిలో మూడు పార్టీలకు సంబంధించిన నాయకులతో ఒక కమిటీ వేస్తున్నామని. ఎన్నికల కమిషన్ నియోజవర్గం మొత్తం 15 బూతులుగా విభజించి ఇచ్చారన్నారు. ఒక్కొక్క బూతు నుండి మూడు పార్టీలకు సంబంధించిన నాయకులతో ఒక కమిటీ వేసి వారి కింద 30 నుంచి 40 ఓటర్లు కు ఒక నాయకుని బాధ్యతలను అప్పగించి అధిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు ఎలక్షన్ ప్రచారానికి వెళ్తామన్నారు. ఈ రాష్ట్రానికి ఎన్డీఏ కూటమి ఎంత అవసరం అనేది ఈ రాష్ట్ర ప్రజలు మొన్నే ఇచ్చిన తీర్పు బట్టి తెలుస్తుందన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలు, పట్టభద్రులు విద్యావంతులు అయిన వారికి ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ ఇస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి మోసం చేశారన్నారు. బారి మెజార్టీ దిశగా ఎమ్మెల్సీ ఎన్నికకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, టిడిపి సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, మద్దిపట్ల సురేష్ వేమగిరి వెంకట్రావు, ఏరు బండి వీర వెంకటరావు, క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా కలిసి పని చేస్తాం!

**మండల దళిత సంఘాల ఐక్యవేదిక తీర్మానం**

**నూతన సంఘం ఆవిర్భావం, కార్యవర్గం ఏర్పాటు**

<Bes | *¢, nd + | ~ : అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా దళితులంతా ఒక తాటిపై కొచ్చి కలిసి పని చేస్తామని మండల దళిత సంఘాల ఐక్యవేదిక తీర్మానించింది. మండల స్థాయి దళిత సంఘాల ఐక్యవేదిక సమావేశం స్థానిక శ్రీ సన్యాసమ్మ ఆలయం వద్ద సోమవారం నిర్వహించారు. మండల నాయకులు కాటపల్లి అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణగారిన వర్గాలను అణిచివేసే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. గ్రామాలలో వివిధ శాఖలుగా ఉన్న దళిత సంఘాలు అన్నీ కలిసి మండల అంబేద్కర్ ఆశయ సాధన సమితిగా ఆవిర్భవించిందన్నారు. అంతకుముందు అంబేద్కర్ చిత్రపటానికి దళిత నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యుల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంఘానికి సమన్వయకర్తగా సబ్బవరపు మాలిబాబును నియమించారు. నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా కార్లి సాయి సుందరరావు (వడ్రాపాలెం), అధ్యక్షులుగా కాటపల్లి అప్పారావు (దేవరాపల్లి), ఉపాధ్యక్షులుగా దువ్వాడ రమేష్ (పెదనందిపల్లి), ప్రధాన కార్యదర్శిగా పతివాడ నాగభూషణం (ములకలాపల్లి), సహాయ కార్యదర్శిగా తాడి అప్పారావు (వెంకటరాజపురం), కోశాధికారిగా కంచిమాల అప్పారావు (దేవరాపల్లి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మచ్చ రామారావు (పెదనందిపల్లి), కార్యవర్గ సభ్యులుగా రొప్పల వెంకటరమణ, తాడి ఎర్ని బాబు, గంగాధర్ శివరామకృష్ణ, కణితి విశాల్, ఇనపచప్ప బుజ్జి, సహాయ కార్యవర్గ సభ్యులుగా సబ్బవరపు శివశంకర్, ఉల్లి శ్రీను, ఉల్లి నరసింహామూర్తి, సబ్బవరపు దారప్ప, సబ్బవరపు అప్పారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లి దేవుళ్ళు, కాటపల్లి అప్పారావు (వెలుగు), దేగల సుదర్శన్, మల్లేటి అర్జున్, చెక్క శ్రీను, కడారి రాజు, ఉల్లి సింహాద్రి, కాటపల్లి గణేష్ పాల్గొన్నారు.

## హలో యువత చలో శ్రీకాకుళం

**22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి**

**ఈ ఏడాది జాబు క్యాలెండర్ తక్షణమే విడుదల చేయాలి**

**అఖిల భారత యువజన సమాఖ్య**

**ఆస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** అనకాపల్లి జిల్లా అఖిల భారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్ ) రాష్ట్ర మహాసభల గోడపత్రికలను చోడవరంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు రాజు మాట్లాడుతూ బాబు వస్తే జాబు క్యాలెండర్ వస్తుందని కోటి ఆశలతో కూటమిని గెలిపించుకుంటే జాబు జాడైనాచెప్పకున్నా! ఎనిమిది నెలలు అవుతున్న కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి నిలిపివేసిన సెక్టర్లన్నీ పున ప్రారంభించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.కడపలో ఉక్కు నిర్మాణం తక్షణమే చేపట్టాలన్నారు.ఈ రాష్ట్రంలో నూతన పరిశ్రమలు రావాలన్నా ఉద్యోగ అవకాశాలుకల్పించాలన్న ప్రత్యేక హెూధ, ఇక ప్యాకేజీ అవసరం అన్నారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలన్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ 11 ఏళ్లలో ఎన్ని కోట్ల ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు.భారత దేశాన్ని నిరుద్యోగ భారతంగా మార్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. ఇప్పటికైనా పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగాన్ని నిర్మూలించాలనికోరారు.6 నుంచి 9 వరకు జరిగే ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను యువతి యువకులు నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## నక్షత్ర ఐఐటి అకాడమీలో ఘనంగా ఫేర్వెల్ వేడుకలు



**కందుకూరు : అస్త్రం న్యూస్:** కందుకూరు పట్టణంలోని నక్షత్ర ఐఐటి అకాడమీలో కరస్పాండెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఫేర్వెల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు డి.ఎస్.పి బాలసుబ్రమణ్యం మరియు విజ్ఞాన్ విహార్ విద్యాసంస్థల చైర్మన్ హరిబాబు హాజరైనారు.డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, కన్నవారి కలలను సాకారం చేయాలని విద్యార్థులకు సూచించారు.విజ్ఞాన్ విహార్ విద్యాసంస్థల చైర్మన్ హరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా విద్యాబుద్ధులు అలవర్చుకొని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని అన్నారు.కరస్పాండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో తాము అనుకున్న గమ్యాన్ని చేరుకునేందుకు నిరంతరం పాటుపడాలన్నారు. తమ కళాశాలలో విద్యార్థులకు విలువలతో కూడిన మంచి విద్యను అందిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో అకాడమీ లెక్చరర్స్ మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## జలజీవన్ బోరు అసంపూర్తి త్రాగటానికి నిరులేక గ్రామస్తులు అవస్థలు

పూర్తి చేయాలనీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి. సూర్యనారాయణ డిమాండ్. డుంబ్రిగుడ మండలం(అస్త్రం న్యూస్ )సరియవలస లో మంచినీటి సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ డిమాండ్ చేశారు గ్రామంలో గిరిజనులతో కలిసి సోమవారం నిరాశన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024లో జల జీవన్ పథకం ద్వారా నిర్మించిన బోరు అసంపూర్తిగా వదిలేసారని దీంతో గ్రామంలో మంచినీరు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

## నేడు తిమిరాంలో సూర్యనారాయణమూర్తి తీర్థ మహోత్సవం



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని తిమిరాం గ్రామంలో రథసప్తమి సందర్భంగా మంగళవారం (నేడు ) సూర్యనారాయణమూర్తి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి ధూప దీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉదయం 9 గంటలకు రంగుల ముగ్గుల కాంపిటేషన్ జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వాలీబాల్ పోటీలు జరుగుతాయని, ఈ పోటీలో ఆహ్వానిత టీములు మాత్రమే పాల్గొంటాయన్నారు. ఇందులో గెలుపొందిన విజేతలకు రూ. 5 వేలు, రూ. 3 వేలు, రూ. 2 వేలు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రినాయుడు తదితరులు హాజరుకానున్నారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి జిల్లాస్థాయి ఎడ్ల పరుగుల ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రూ. 12 వేలు, రూ. 10 వేలు, రూ. 8 వేలు, రూ. 6 వేలు, రూ. 4 వేలు, రూ. 2 వేలు, వెయ్యి రూపాయలు చొప్పున బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. రాత్రికి వివిధ సంస్కృతి కార్యక్రమములు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## కూటమి 1/70 పై మీ కమిట్మెంట్ ఏంటి?

**సాక్షత్తు సభపతి అయ్యన్న 1/70 సవరణ అనటం దురదృష్టకరం.**

**గిరిజనుల చట్టాలు అంటే చులకన**

**స్పీకర్ వ్యాఖ్యలపై కూటమి ప్రభుత్వం స్పష్టత నివ్వాలి. డా "కుంభ రవిబాబు.**



**అల్లూరి జిల్లా (అస్త్రం న్యూస్ ):** అరకువేలి మండలంలో సోమవారం డాక్టర్ కుంభ రవిబాబు కేంప్ కార్యాలయం లో 1/70చట్టం సవరణ చేయాలని అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గిరిజనుల చట్టాలు హక్కులను నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం తెరలేపిందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కుంభ రవిబాబు ధ్వజమెత్తారు.గిరిజనుల రక్షణగా ఉన్న 1/70 చట్టం సవరణ చేయాలనీ సాక్షాత్తు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఈ వాక్యాలను వ్యాఖ్యానించడం దురదృష్టకరం. గిరిజనులను చులకన భావం తో ఈ వ్యాఖ్యలు చేసినట్లు భావిస్తూ స్పీకర్ చేసిన వ్యాఖ్యలపై కూటమి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

## అశ్రునయనాల మధ్య సాఫ్ట్ వేర్ ఇంజనీర్ లీల అంత్యక్రియలు



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :**మిరాకిల్ సాఫ్ట్ వేర్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న చేనులపాలెం గ్రామానికి చెందిన రొంగలి లీల(24), ఆదివారం విజయనగరం జిల్లా, పోలేపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. సోమవారం పోస్టుమార్టం అనంతరం ఆమె స్వగ్రామం చేనులపాలానికి మృతదేహాన్ని తీసుకువచ్చారు. గ్రామస్తులు, కుటుంబీకులు, తల్లిదండ్రుల అశ్రు నయనాల మధ్య లీల అంత్యక్రియలు నిర్వహించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఉద్యోగం నిర్వహిస్తున్న కుమార్తెకు పెళ్లి చేసి రెండు అక్షంతలు వేసే సమయంలో ఇంతటి ఘోరం జరిగిపోయింది అంటూ తల్లిదండ్రులు విలపించడంతో ఒక్కసారిగా గ్రామం అంతా కన్నీటి పర్యంతమయ్యారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి: జీసీసీ చైర్మన్ కిడారి

**ముఖ్య అతిధి రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి**





**అల్లూరి జిల్లా( అస్త్రం న్యూస్ ):** మన్యం జిల్లా కేంద్రం పార్వతిపురం లో కూటమి అభ్యర్థుల సమావేశం స్థానిక ఎమ్మెల్యే విజయచంద్ర అధ్యక్షతన పార్వతిపురం నియోజకవర్గం కురుపాం సాలూరు పాలకొండ నియోజకవర్గాల కూటమి నాయకులతో సమావేశం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి రాష్ట్ర మాజీ మంత్రి రాష్ట్ర జిసిసి చైర్మన్‌బి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిధులుగా పాల్గోనారు.ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర ప్రజలు కోరుకున్న ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఏర్పడిందని గత ఎన్నికల్లో వైసీపీని గుణపాఠం చెప్పడానికి అన్ని వర్గాల ప్రజలు అందరూ ఏకమై వైసీపీని ఓడించామని గత వైసిపి ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగులకు రైతులకు విద్యార్థులకు కార్మికులకు గత వైసిపి అన్యాయం చేసిందని అభివృద్ధి సంక్షేమం అందించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ద్వారానే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు నిరుద్యోగులకు 20 లక్షల ఉపాధి అవకాశాల కోసం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దావోస్ నుండి కంపెనీలు తరలి వస్తున్నాయని రాష్ట్ర రాజధాని అభివృద్ధి చెందాలన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలన్నా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్నా అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రానున్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిత్వాన్ని బలపరిచి గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ దిశగా ఓటరుగా ఉన్న ఉపాధ్యాయులతో ప్రతి ఒక్కరూ కలిసి కూటమి అభ్యర్థిత్వాన్ని గెలుపుకు ప్రతి ఒక్కరి కృషి ఉండాలని రాష్ట్ర జీసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తో పాటు కురుపాం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోయిక జగదీశ్వరి పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కూటమి నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యునికి సహచరులు చేయూత



**కూనవరం,అస్త్రం ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కాచవరం గ్రామానికి చెందిన కాచవరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచి లక్ష్మీకాంతం భర్త గ్రామీణ వైద్యుడు( ఆర్ఎంపి ) తాత బాలయోగి (54) తీవ్రమైన కాలేయ వ్యాధి(లివర్ సిర్రోసిస్)తో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న తోటి గ్రామీణ వైద్యులు బాలయోగి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబానికి మనో ధైర్యం కలిపించి చింతూరు డివిజన్ ముంపు మండలాల గ్రామీణ వైద్యుల సహాయక సంఘం తరుపున 25,500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాలయోగి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు ఎస్.కె అనీఫ్ కూనవరం మండల అధ్యక్షులు, అయినబోయిన సురేష్ మాట్లాడుతూ..తోటి సీనియర్ గ్రామీణ వైద్య మిత్రుడు తాత బాలయోగి లివర్ సిర్రోసిస్ వ్యాధితో అనారోగ్యానికి గురికావడం చాలా బాధాకరమని వారు త్వరగా కోలుకోవాలని,సాటి మిత్రుడు ఆపదలో ఉన్నాడని తెలుసుకొని తోటి మిత్రులకు బాలయోగి ఆరోగ్య పరిస్థితులను వివరించామని దానికి స్పందించిన గ్రామీణ వైద్య మిత్రులు మానవత దృక్పథంతో తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం బాలయోగి భార్య లక్ష్మీకాంతం కన్నీరు మున్నీరుగా విలపిస్తు తన భర్త ఆరోగ్య పరిస్థితులను వివరిస్తూ..కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు మంచం పాలవడంతో ఉన్న డబ్బులు వైద్యానికి ఖర్చు పెట్టడంతో అంతంత మాత్రంగా బతుకుతున్న మా కుటుంబం నేడు దిక్కులేని స్థితిలో ఉన్నామని భద్రాచలం మొదలుకొని ఖమ్మం,విజయవాడ, హైదరాబాద్ ట్రీట్మెంట్ కోసం తీసుకొని వెళ్లి హాస్పిటల్లో చూపించామని అన్ని పరీక్షలు చేసి మందులతో నయం కాదని కాలేయ మార్పిడి ఒకటే మార్గమని డాక్టర్లు తేల్చి చెప్పారని ప్రస్తుతం ఇంటి వద్దనే మందులు వాడుతున్నామని ఆవేదన వ్యక్తపరిచారు.ఈ విపత్కర సమయంలో తోటి గ్రామీణ వైద్యులు చేసిన ఆర్థిక సహాయం వెలకట్టలేనిదని వారికి జీవితాంతం రుణపడి ఉంటామని ఈ రోజుల్లో ఆపదలో ఉన్న తోటి మిత్రుని ఆదుకోవాలని ఆలోచన రావటమే ఓ గొప్పతనమని సహృదయంతో మానవత్వాన్ని చాటిచెబుతూ తమకు ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రతి గ్రామీణ వైద్యునికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. సహృదయంతో దాతలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూనవరం బ్రాంచ్ అకౌంట్ నెంబర్ 31522 778668, ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్బిఐ ఎన్0008795 కు విరాళాలు ఇవ్వాల్సిందిగా అర్థించారు.ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ గ్రామీణ వైద్యులు తిరుపాల్,అనీఫ్, సురేష్,ఆర్.రమేష్ ,సైదా రెడ్డి,రఘు,కిరణ్,అశోక్, సాగర్,వెంకన్న ,నరసింహారావు,ఎం.రమేష్ పాల్గొన్నారు.

## అయోడిన్ మీద అంగన్వాడి సిబ్బంది కి శిక్షణా కార్యక్రమాలు

**సింగరాయకొండ: అస్త్రం న్యూస్ :** ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యం లో సింగరాయకొండ మండలాల అంగన్వాడి సిబ్బంది కి శిక్షణా కార్యక్రమాలు ను సీడీపివో మల్లీశ్వరి , ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్ స్తానిక గీత మందిరం లో ప్రారంబిచటం జరిగింది.ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ జిల్లా అధికారి శ్రీనివాస్ మాట్లాడుతు సంస్థ నుండి ప్రకాశం జిల్లాలో సుమారు గా 40 గ్రామాలలో ఉన్న వయోజన బాలలు, గర్భిణీ, బాలింతలు మరియు ఇతర స్త్రీలు కి అయోడిన్ మరియు ఆరోగ్యకర ఆహారపు అలవాట్లు మీద అవగాహణ కార్యక్రమాలు తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే వీధి నాటకాలు సంస్కృతిక కార్యక్రమాలు ద్వారా 40 గ్రామాలలో అవగాహణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు..ఈ శిక్షణా కార్యక్రమాలు కి ట్రైనర్ గా రిమ్స్ మెడికల్ ఆఫీసర్ డా ప్రదీప్ కుమార్ అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతలు, అయోడిన్ లోపనివారణకు ఏమీ జాగ్రత్తలు తీసుకోవాలి అనే దానిమీద అంగన్వాడి సిబ్బంది కి శిక్షణా ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్ లు, ఆషా వర్కర్స్ మరియు సంస్థ సిబ్బంది బాపట్ల దివ్య, రంగలక్ష్మి, అరుణ జ్యోతి మరియు రేవతి పాల్గొనటం జరిగింది.







## జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థునులకు బహుమానం

**సింగరాయకొండ: అస్త్రం న్యూస్ :** జనవరి 24వ తేదీన ఒంగోలులో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో జరిగిన చిత్రలేఖన పోటీలలో సింగరాయకొండ బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు కే.సౌమ్య మరియు జి.జస్మితలు జిల్లా స్థాయిలో 6 నుండి 10వ తరగతి విద్యార్థుల స్థాయిలో జిల్లాస్థాయి ప్రథమ బహుమతి మరియు కన్సోలేషన్ బహుమతులను సాధించడం జరిగింది. ఈ మేరకు ఆదివారం సాయంత్రం వారికి బహుమతి ప్రధానం జరిగింది. బహుమతులు సాధించిన విద్యార్థినులని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది అభినందించారు. అలాగే వారికి ప్రోత్సాహాన్ని శిక్షణను ఇచ్చిన చిత్రలేఖన ఉపాధ్యాయుడు జేవి సుబ్బారావును పాఠశాల సిబ్బంది అభినందించారు.

## టూరిజం అభివృద్ధిలో భాగంగా చలి ఉత్సవాలు.జీసీసీ చైర్మన్ కిడారి

**ఉత్తరాంధ్ర అరుకు,పాడేరు,చింతపల్లి, లంబసింగి పర్యటక ప్రాంతాలు అభివృద్ధికి.**

**చలి ఉత్సవాలు ఘనంగా జరగటాని ఓర్వలేని వైసీపీ.**



**అస్త్రం న్యూస్:** ఫిబ్రవరి ఉత్తరాంధ్ర అరకు ఊటిలో మూడు రోజులపాటు జరిగిన చలి ఉత్సవాలు చాలా ఘనంగా జరిగాయని ఎన్నడూ లేని విధంగా చలి ఉత్సవాలు జరగడం వైసిపి ఓర్వలేకపోతుందని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అరుకు పాడేరు చింతపల్లి లంబసింగి ఇతర పర్యాటక ప్రాంతాలు అభివృద్ధి లో భాగంగానే చలి ఉత్సవాలు మూడు రోజులు జరిపామని గత వైసీపీ ప్రభుత్వంలో ఎప్పుడు ఇలా జరగలేదని కూటమి ప్రభుత్వంలో ఇంత ఘనంగా జరగడాన్ని చూసి వైసిపి ఓవలేకపోతుందని ఏదో రకంగా ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమం వైసీపీ నాయకులు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని చలి ఉత్సాహాల్లో వెళ్ళిన ప్రతి ఒక్కరూ ఆనందంలో మునిగి తేలుతున్నారని చలి ఉత్సవాల్లో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యటకులు అరుకు అందాలను చూసి ఉబ్బి తప్పిపోయారని అనేకమంది ఆనందాన్ని వ్యక్తం చేశారని ప్రజల కోసం హెలికాప్టర్ రైట్స్ పేరాడ్ రైట్స్ హార్ట్ టెక్ బెలూన్స్ లాంటి అనేక కార్యక్రమాలు చేశామని అడ్వాన్జర్ స్పోర్ట్స్ వల్ల యువకుల్లో నూతన ఉత్సాహం వచ్చిందని గిరిజన ప్రాంతం పర్యాటకంగా ఇంకా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని దాని ద్వారా స్థానిక ఆదివాసులకు ఉపాధి అవకాశాలు లభిస్తుందని ప్రజలు మెచ్చే మంచి కార్యక్రమాలు భవిష్యత్తులో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇచ్చే కార్యక్రమాలు చేస్తే వైసిపికి నచ్చదని కూటమి ప్రభుత్వం ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తుందని అనవసర విమర్శాలు వైసిపి నాయకులు చేస్తే ఊరుకునేది లేదని ఆదివాసి సమస్యలపై అసెంబ్లీలో వెళ్లి మాట్లాడే నైతిక హక్కు కోల్పోయిన ఎమ్మెల్యేలు అరుకు చలి ఉత్సాహం కోసం ప్రభుత్వానికి విమర్శించడం హాస్యస్పదంగా ఉందని ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తులు సలహా సూచనలు ఇవ్వాలి తప్పితే విమర్శించటం వల్ల ఒరిగేది ఏమీ లేదని ఇప్పటికైనా చలి ఉత్సవాలపై విమర్శలు ఆపాలని లేదంటే ప్రజా ఆగ్రహానికి మీరు గురి కాక తప్పదని వైసిపి నాయకులను రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ చురకలు అంటించారు.